


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 19-09-2026 | సంపుటి - 31 | సంచిక - 117 | రూ : 4 | పేజీలు: 8

ఏప్రిల్ నాటికి
పుష్కర పనులన్నీ పూర్తికావాలి

నిధుల కొరత ఉండదు.. నాణ్యతలో రాజీపడొద్దు



- **క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలు**

హైదరాబాద్: రాబోయే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో నిర్వహించాలని, అందుకనుగుణంగా వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తిచేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఎన్ని నిధులైనా కేటాయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని, పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడొద్దని స్పష్టంచేశారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆయన అధ్యక్షతన 'గోదావరి పుష్కరాలు 2027' క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు. దేవాదాయశాఖ పరంగా చేపట్టే పనుల గురించి దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు వివరించారు. 'పుష్కర ఏర్పాట్లలో సమన్వయలోపం తలెత్తకుండా జిల్లాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించాం. రద్దీ అధికంగా ఉండే టైర్ 1 ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఇంటిగ్రేటెడ్ డ్యాష్‌బోర్డును వెంటనే అందుబాటులోకి తేవాలి' అని శ్రీధర్‌బాబు సూచించారు.

తరువాయి 2లో

ఆక్రమణలపై ఆధారాలను
ప్రీజలకు చూపించి... చెప్పాలి!

- **విమర్శలతో ఉపయోగం లేదు**
- **ఎంపీలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన**
- **నేడు జన్వాడ ఫాంహౌస్‌కు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు!**



హైదరాబాద్: భారాస నేతల భూములు, ఆక్రమణలకు సంబంధించిన ఆధారాలు ప్రత్యక్షంగా ప్రజలకు చూపించి వివరించి చెప్పాలని ఎంపీలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు సమాచారం. శుక్రవారం వారు సిద్దిపేట పర్యటనకు వెళ్లేముందు... అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో రేవంత్‌రెడ్డితో మాట్లాడారు. ఈ సందర్భంగా '22ఏ'పై శాసనసభలో జరిగిన చర్చలు, భారాస నేతల భూముల అంశాలపై వారు తరువాయి 2లో

తెలంగాణలో రానున్న
రెండు వారాలు వేర్షాలు

2లో



రోబోటిక్ సోలార్ ఫామ్‌లు
గూగుల్, బిల్ గేట్స్ కీలక భాగస్వామ్యం

- **రోబోలతో సోలార్ ఫామ్స్ నిర్మించే స్టార్టప్‌లో భారీ పెట్టుబడులు**
- **గూగుల్, బిల్ గేట్స్ ఫండ్‌తో పాటు 31.8 మిలియన్ డాలర్ల నిధులు**
- **కొత్త టెక్నాలజీతో రెట్టింపు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం**
- **ఈ ఏడాదే 100 మెగావాట్ల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రణాళిక**
- **డేటా సెంటర్లు, ఏఐ అవసరాలకు పెరుగుతున్న సోలార్ డిమాండ్**



సౌర విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్న ఒక స్టార్టప్‌పై టెక్ దిగ్గజాలు పెట్టుబడుల వర్షం కురిపించాయి. రోబోల సహాయంతో అత్యంత వేగంగా సోలార్ ఫామ్‌లను నిర్మించే కాలిఫోర్నియాకు చెందిన 'ప్లాంటెడ్' అనే స్టార్టప్ తాజాగా 31.8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 265 కోట్లు) నిధులను సమీకరించింది. ఈ పెట్టుబడులు పెట్టిన వారిలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌కు తరువాయి 2లో

సీఎంతో భేటీ
ఢిల్లీ ప్రచారకర్తగా సంజు శాంసన్

- **జన్ కౌశల్ కేంద్రానికి బ్రాండ్ అంబాసిడర్‌గా సంజూ నియామకం**
- **ఛత్తీస్‌గఢ్ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్లతోనూ సమావేశమైన సీఎం**
- **ప్రభుత్వ పాఠశాలల కోసం 'విరాసత్ క్లబ్ స్కీమ్' ప్రారంభం**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా శుక్రవారం పలు కీలక కార్యక్రమాల్లో బిజీగా గడిపారు. ఈ క్రమంలో స్టార్ క్రికెటర్, యూత్ ఐకాన్ సంజూ శాంసన్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అతడిని మదన్ లాల్ ఖురానా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని మోతీ నగర్ జన్ కౌశల్ కేంద్రానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు ప్రకటించారు. తరువాయి 2లో

స్పామ్, రోబోకాల్స్‌పై
ట్రాయ్ ఉక్కుపాదం!

- **విచారణ ఆధారిత ప్రచారానికి 7 రోజుల పరిమితి**
- **రోబోకాల్స్‌కు ప్రీ-డిక్లరేషన్ తప్పనిసరి**
- **డిక్లరేషన్ లేని కాల్స్ స్పామ్‌గా పరిగణన**
- **ఆటోమేటెడ్ కాల్‌కు 5 పైసల ఛార్జీ**
- **1601 సిరీస్‌ను ఇతర రంగాలకు విస్తరణ** 2లో





పాక్‌లో నెత్తురోడిన మసీదు
15 మంది మృతి 2లో

- **పాకిస్థాన్‌లోని కోహాట్‌లో మసీదుపై ఉగ్ర దాడి**
- **ఈ ఘటనలో ఐదుగురు పోలీసులతో సహా 15 మంది మృతి**
- **50 మందికి పైగా తీవ్ర గాయాలు, పలువురి పరిస్థితి విషమం**
- **పోలీసు కార్యాలయమే లక్ష్యంగా దాడి జరిగినట్లు అనుమానం**
- **ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించలేదు**

జకార్తాలో ఇటలీ యుద్ధనౌక
సరికొత్త చరిత్ర

- **ఇండోనేషియాకు చేరిన తొలి విమాన వాహక నౌక**
- **ఇటలీ ఉచితంగా అందించిన 41 ఏళ్ల నాటి యుద్ధనౌక**
- **విపత్తు సహాయక చర్యలే ప్రధాన లక్ష్యమన్న ప్రభుత్వం**
- **ఆధునికీకరణ, నిర్వహణ ఖర్చులపై విమర్శలు** 2లో



ఢీయూ ఎన్నికల్లో రౌడీయిజం
హైకోర్టు ఫైర్

- **10 నుంచి 20 వాహనాల కాన్వాయ్‌లు క్యాంపస్‌లోకి ఎలా వచ్చాయని ఢిల్లీ హైకోర్టు ప్రశ్న**
- **ఒక వ్యక్తి తుపాకీ పట్టుకున్న పరిశీలించి తీవ్ర అసహనం**
- **ఇలాంటి వారిని విద్యార్థులుగా ఎలా పరిగణిస్తారని ప్రశ్న**



ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల ప్రచారంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, నిబంధనల ఉల్లంఘనలపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. క్యాంపస్‌లో విద్యార్థి సంఘాల అక్రమాలు, గూండాగిరి తీరుపై మండిపడుతూ 'మీ పద్ధతి ఇంకా మార్చుకోలేదు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిగా నిలిపివేస్తామని హెచ్చరించడమే కాకుండా, ఫలితాల అనంతరం క్యాంపస్ తరువాయి 2లో

ఏప్రిల్ నాటికి పుష్కర పనులన్నీ పూర్తికావాలి

హైదరాబాద్: రాబోయే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో నిర్వహించాలని, అందుకనుగుణంగా వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తిచేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఎన్ని నిధులైనా కేటాయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని, పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడొద్దని స్పష్టంచేశారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆయన అధ్యక్షతన 'గోదావరి పుష్కరాలు 2027' క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు. దేవాదాయశాఖ పరంగా చేపట్టే పనుల గురించి దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు వివరించారు. 'పుష్కర ఏర్పాట్లలో సమన్వయలోపం తలెత్తకుండా జిల్లాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించాం. రద్దీ అధికంగా ఉండే టైర్ 1 ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఇంటిగ్రేటెడ్ డ్యాష్‌బోర్డును వెంటనే అందుబాటులోకి తేవాలి' అని శ్రీధర్‌బాబు సూచించారు.

బాసర, కాళేశ్వరంలో సౌండ్- లైట్‌షోలు

వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితోపాటు కొత్త పర్యాటక అనుభవాల్ని అందించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు పర్యాటకాభివృద్ధి సంస్థ తెలిపింది. గోదావరి తీర ప్రాంతాలతోపాటు ఇతర చోట్ల కూడా పర్యాటక సౌకర్యాల్ని మెరుగుపరచనున్నట్లు వెల్లడించింది. 'బాసర, కాళేశ్వరంలో సౌండ్‌లైట్ షోలు ఏర్పాటు చేయనున్నాం. తీర ప్రాంతాల్లో బోటింగ్ సౌకర్యాలు, జెట్టీలు ఏర్పాటు చేస్తాం. లైఫ్‌గార్డ్ రెస్క్యూ ట్యూబ్‌లు, మ్యూజిక్ ఫ్లోటింగ్ జెట్టీల సరఫరాకు టెండర్లు పిలిచాం. నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో 5 స్టార్ రిసార్ట్, బడ్జెట్ హోటల్, హైదరాబాద్‌లో డబుల్ డెక్కర్ బస్సులు వంటి కీలక ప్రాజెక్టులకు కూడా టెండర్లు ఆహ్వానించాం. ఈ నెల 24 నుంచి బిడ్లు సమర్పించవచ్చు' అని సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో వివరించింది.

పాక్‌లో నెత్తురోడిన మసీదు
15 మంది మృతి

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రక్తపాతం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్, కోహట్ నగరంలో శుక్రవారం ఓ మసీదును లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ ఘోర ఘటనలో ఐదుగురు పోలీసు అధికారులతో సహా కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 56 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసు కార్యాలయాల సముదాయానికి సమీపంలో ఉన్న మసీదులోకి ఓ ఉగ్రవాది పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో దూసుకెళ్లాడు. ఈ భారీ పేలుడు ధాటికి మసీదు కుప్పకూలగా, సమీపంలోని పోలీసు భవనం ప్రహరీ గోడ సైతం నేలమట్టమైంది. అనంతరం, తుపాకులతో సాయుధులైన మరో ఇద్దరు ఉగ్రవాదులు పోలీసు ప్రాంగణంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. అయితే, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు జరపడంతో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. గాయపడిన వారిలో అధికశాతం ప్రార్థనల కోసం వచ్చినవారేనని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఈ కిరాతక దాడిని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేశ అధ్యక్షుడు ఆకాంక్షించారు. పొరుగునే ఉన్న హంగూ జిల్లాలో గురువారం జరిగిన బాంబు దాడిలో ఆరుగురు సైనికులు మరణించిన మరుసటి రోజే ఈ దారుణం జరగడం కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో పాకిస్థానీ తాలిబన్లు (టీటీపీ) భద్రతా దళాలు, పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులను ముమ్మరం చేశారు. కాగా, తాజా దాడికి సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థా బాధ్యత ప్రకటించలేదు.

సీఎంతో భేటీ: ఢిల్లీ ప్రచారకర్తగా సంజు శాంసన్

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా శుక్రవారం పలు కీలక కార్యక్రమాల్లో బిజీగా గడిపారు. ఈ క్రమంలో స్టార్ క్రికెటర్, యూత్ ఐకాన్ సంజూ శాంసన్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అతడిని మదన్ లాల్ ఖురానా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని మోతీ నగర్ జన్ కౌశల్ కేంద్రానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు ప్రకటించారు. ఢిల్లీ టీమ్‌తో చేరినందుకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ భేటీ అనంతరం ముఖ్యమంత్రి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "సంజూకు ఢిల్లీతో ప్రత్యేక అనుబంధం ఉంది. అతడు తన బాల్యంలో క్రికెట్ ప్రయాణాన్ని ఇక్కడే ప్రారంభించాడు. ఇప్పుడు బ్రాండ్ అంబాసిడర్‌గా ఢిల్లీ యువతలో నైపుణ్యాభివృద్ధి, మెరుగైన అవకాశాలు, స్వావలంబన పట్ల స్ఫూర్తిని నింపుతాడు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీశ్ ఖురానాతో పాటు ట్రినిటీ ఫౌండేషన్, ఐఏసీటీ ఎడ్యుకేషన్ సభ్యులు పాల్గొన్నారు. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా సీఎం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నగరం యొక్క చారిత్రక వారసత్వంపై అవగాహన కల్పించే లక్ష్యంతో 'విరాసత్ క్లబ్ స్కీమ్'ను ఆమె ప్రారంభించారు. తొలి దశలో 75 'సీఎం శ్రీ' పాఠశాలల్లో ఈ క్లబ్‌లను ఏర్పాటు చేస్తామని, తదుపరి కాలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వీటిని విస్తరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి ఆశిష్ సూద్, పర్యాటక శాఖ మంత్రి కపిల్ మిశ్రా పాల్గొన్నారు. అంతకుముందు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన యువ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, డిజిటల్ క్రియేటర్లతో సీఎం రేఖా గుప్తా ఢిల్లీ సచివాలయంలో సమావేశమయ్యారు. వీరు ఐదు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి, నగర అభివృద్ధిని తమ సృజనాత్మకతతో ప్రపంచానికి చాటిచెబుతారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

ఆక్రమణలపై ఆధారాలను ప్రజలకు చూపించి... చెప్పాలి!

హైదరాబాద్: భారాస నేతల భూములు, ఆక్రమణలకు సంబంధించిన ఆధారాలు ప్రత్యక్షంగా ప్రజలకు చూపించి వివరించి చెప్పాలని ఎంపీలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు సమాచారం. శుక్రవారం వారు సిద్దిపేట పర్యటనకు వెళ్లేముందు... అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో రేవంత్‌రెడ్డితో మాట్లాడారు. ఈ సందర్భంగా '22ఏ'పై శాసనసభలో జరిగిన చర్చలు, భారాస నేతల భూముల అంశాలపై వారు కూడా పలు వివరాలను సీఎంకు చెప్పినట్లు సమాచారం. కేసీఆర్‌కు పుట్టినప్పుడే వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ ప్రకటించారని... మరి 2004, 2009 ఎన్నికల అఫిడవిట్లలో కేసీఆర్ వాటి వివరాలు ఎందుకు ఇవ్వలేదనే అంశాన్నికూడా వారు సీఎం వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. దీనికి ఆయన స్పందిస్తూ భారాస నేతలు వారి పాలనలో యథేచ్ఛగా భూములను రాయించుకున్నారని.. వాటి వివరాలన్నీ అధికారుల వద్ద సేకరించి అవి ఏఏ గ్రామాల్లో ఉంటే వాటి వద్దకు వెళ్లి పరిశీలించి అక్కడి నుంచే ప్రజలకు, మీడియాకు వివరిస్తే వాస్తవాలు అందరికీ అర్థమవుతాయని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది. ప్రభుత్వంపై భారాస నేతలు అవాస్తవ ఆరోపణలతో దుష్ప్రచారం చేస్తున్నారని.. వాటిపై మాటకుమాట అన్నట్లు అధికార పార్టీ తరఫున విమర్శలతో ఉపయోగం ఉండదని సీఎం అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. కేటీఆర్, హరీశ్‌రావు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టాలంటే పక్కా ఆధారాలను తీసుకుని భూముల్లోకి వెళ్లి చూపడమే పరిష్కారమని సీఎం చెప్పినట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు... శనివారం జన్వాడలో కేటీఆర్ ఫాంహౌస్ భూముల వద్దకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిసింది. కేసీఆర్ ఫాంహౌస్‌లో భూములపై ప్రస్తుతం రెవెన్యూ అధికారుల విచారణ జరుగుతోంది. అధికారులు వాస్తవాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన తర్వాత ఆధారాలను పరిశీలించి అక్కడికి కూడా వెళ్లి ప్రజలకు వివరాలు చెప్పాలని ఎంపీలు, ఎమ్మెల్సీలు నిర్ణయించినట్లు సమాచారం.

ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికల్లో
గూండాగిరిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల ప్రచారంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, నిబంధనల ఉల్లంఘనలపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. క్యాంపస్‌లో విద్యార్థి సంఘాల అక్రమాలు, గూండాగిరి తీరుపై మండిపడుతూ 'మీ పద్ధతి ఇంకా మార్చుకోలేదు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిగా నిలిపివేస్తామని హెచ్చరించడమే కాకుండా, ఫలితాల అనంతరం క్యాంపస్ పరిధిలోనూ, హాస్టళ్లలోనూ ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని నిషేధం విధించింది. విచారణ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేని 10 నుంచి 20 వాహనాల కాన్వాయ్‌లు క్యాంపస్‌లోకి ఎలా వచ్చాయని, వాహనాల పైకప్పులపై నిలబడి ప్రచారం చేయడంపై న్యాయస్థానం అధికారులను నిలదీసింది. అభ్యర్థులలో భయాందోళనలు రేకెత్తించేలా ఉన్న కాన్వాయ్ ఫొటోలను, అలాగే ఒక వ్యక్తి తుపాకీ పట్టుకుని ఉన్న దృశ్యాలను పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. అలాంటి వారిని అసలైన విద్యార్థులుగా ఎలా పరిగణిస్తారని ప్రశ్నిస్తూ, వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడవద్దని ఢిల్లీ పోలీసులకు స్పష్టం చేసింది. ఈ ఉల్లంఘనలపై బాధ్యులైన విద్యార్థి సంఘాలు, అభ్యర్థులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

జకార్తాలో ఇటలీ యుద్ధనౌక.. సరికొత్త చరిత్ర

ఇండోనేషియా నౌకాదళ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశపు మొట్టమొదటి విమాన వాహక నౌక, ఇటలీకి చెందిన ఐటీఎస్ గిసెప్పే గారిబాల్డి, శుక్రవారం ఉదయం ఉత్తర జకార్తాలోని తాంజుంగ్ ప్రియోక్ నౌకాశ్రయానికి చేరుకుంది. 41 ఏళ్ల నాటి ఈ నౌకను ఇటలీ ప్రభుత్వం ఇండోనేషియాకు ఉచితంగా (గ్రాంట్‌గా) బదిలీ చేసింది. ఇండోనేషియా జలాల్లోకి ప్రవేశించిన ఈ నౌకకు దేశీయ యుద్ధనౌకలు స్వాగతం పలుకుతూ పోర్టు వరకు తీసుకెళ్లాయి. రక్షణ మంత్రి స్జాఫ్రీ స్జామ్‌సోద్దీన్‌తో పాటు త్రివిధ దళాల అధిపతులు ఈ నౌకను అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నేవల్ ఏవియేషన్ సెంటర్‌కు చెందిన ఐదు విమానాలు పోర్టుపై ప్రదర్శన ఇచ్చాయి. ఆగస్టు 24న ఇటలీ నుంచి బయలుదేరిన ఈ నౌక, ఈ నెల 25న ఇండోనేషియా నౌకాదళంలోకి 'కేఆర్ఐ శ్రీవిజయ' పేరుతో చేరనుంది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరుకానున్నారు. ఈ నౌకను ప్రధానంగా సైనిక కార్యకలాపాల కంటే విపత్తు సహాయ, మానవతావాద చర్యలకే వినియోగిస్తామని ఇండోనేషియా అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా హెలికాప్టర్ల ద్వారా కార్చిచ్చులను అదుపుచేయడం వంటి పనులకు ఇది ఉపయోగపడుతుందని అధ్యక్షుడు ప్రబోవో తెలిపారు. అయితే, ఈ పాత నౌక రాకపై దేశంలో తీవ్ర చర్చ జరుగుతోంది. దీని ఆధునికీకరణకు సుమారు 7.2 ట్రిలియన్ల రుపియాలు ఖర్చవుతాయని రక్షణ శాఖ అంచనా వేయగా, మొత్తం ఖర్చు 16 ట్రిలియన్లకు చేరవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇంత భారీ మొత్తంతో పాత నౌకను బాగుచేయడం కన్నా, కొత్త యుద్ధనౌకలను కొనుగోలు చేయడం మేలని

స్పామ్, రోబోకాల్స్‌పై ట్రాయ్ ఉక్కుపాదం!

స్పామ్ కాల్స్, వాణిజ్య సందేశాలకు అడ్డుకట్ట వేసేందుకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఆటోమేటెడ్ కాల్స్, వినియోగదారుల విచారణ ఆధారంగా చేసే ప్రచార కాల్స్‌పై ఆంక్షలను మరింత కఠినతరం చేసింది. ఒక వ్యక్తి ఏదైనా ఉత్పత్తి లేదా సేవ గురించి కంపెనీని సంప్రదిస్తే.. ఆ విచారణ ఆధారంగా వాణిజ్య సందేశాలు లేదా కాల్స్ ఏడు రోజుల వరకే చేసేందుకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత అదే విచారణను ఆధారంగా చేసుకుని ప్రచార కమ్యూనికేషన్ చేయడానికి వీలుండదు. ఇక ముందుగా రికార్డు చేసిన వాయిస్‌తో చేసే ఆటోమేటెడ్ లేదా రోబోకాల్స్‌కు 'ప్రీడిక్లరేషన్' తప్పనిసరి చేసింది ట్రాయ్. ఈ డిక్లరేషన్ లేకుండా ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా చేసే కాల్స్‌ను స్పామ్‌గా పరిగణిస్తారు. అనుమతి లేని ఆటోమేటెడ్ కాల్స్‌ను నిరుత్సాహపరిచేందుకు ఒక్కో కాల్‌కు 5 పైసల టెర్మినేషన్ ఛార్జీ విధించాలని నిర్ణయించింది. దీంతో వాణిజ్య అవసరాల కోసం ఆటోమేటెడ్ కాలింగ్ సిస్టమ్స్‌ను దుర్వినియోగం చేయకుండా అడ్డుకట్ట వేయాలని ట్రాయ్ భావిస్తోంది. లావాదేవీలు, సేవలకు సంబంధించిన కాల్స్ కోసం 1601 సిరీస్ నంబర్లను ఇతర రంగాలకు విస్తరించే ప్రక్రియను ట్రాయ్ ప్రారంభించింది. తొలి దశలో విద్యుత్ పంపిణీ సంస్థలు, నీటి సరఫరా సంస్థలు, సిటీ గ్యాస్ సంస్థలు, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు సహా యుటిలిటీ సేవల సంస్థలకు ఈ నంబర్లను కేటాయించనున్నారు. దీంతో సాధారణ 10 అంకెల మొబైల్ నంబర్ల నుంచి వచ్చే నకిలీ కాల్స్, మోసాలను గుర్తించడం వినియోగదారులకు సులభం కానుంది.

తెలంగాణలో రానున్న
రెండు వారాలు వర్షా లు

హైదరాబాద్: గడిచిన వానాకాలం అంతా లోటుతోనే ముగియగా.. చివరి రెండు వారాల్లో మాత్రం సాధారణ స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. తాజాగా ముందస్తు అంచనాలను విడుదల చేసింది. ఈ నెల 19 నుంచి 24వ తేదీలోపు ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీంతో సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. 25 నుంచి అక్టోబరు 1 వరకు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. దీంతో సాధారణ వర్షపాతం నమోదయ్యే వీలుందని వివరించింది. రాష్ట్రంలో శుక్రవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలో 7.4 సెం.మీ.లు కురిసింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ 6.7, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం 6, యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు 4.9, వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో 3.4 సెం.మీ.ల వర్షం కురిసింది.

పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్ర**

*** బాసరలో పుష్కరాల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ప్రజా స్ఫూర్తి, భైంసా : గోదావరి పుష్కరాల పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బాసర ఈవో కార్యాలయంలో గోదావరి పుష్కరాల పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసరలో పుష్కరాలకు వచ్చే భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు, వీఐపీ, వీవీఐపీ భక్తులకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, సంఖ్య లెక్కింపు అంశాల్లో కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు. చేపట్టే పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని స్పష్టం చేశారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. భక్తుల రద్దీ మేరకు తగిన రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.



తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి వసతి కల్పించాలని చెప్పారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం పుష్కరాల కొరకు బాసరలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, అనిల్, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్లేట్ స్కూల్స్‌లో ఘనంగా మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం

ప్రజాస్ఫూర్తి, జన్నారం: జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సెలెన్స్ పాఠశాలలో శుక్రవారం రోజున స్లేట్ హైస్కూల్ మరియు స్లేట్ సీబీఎస్ఈ పాఠశాల ఆధ్వర్యంలో మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్లేట్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్జాతీయ అంశాలపై అవగాహన, నాయకత్వ లక్షణాలు, పబ్లిక్ స్పీకింగ్, కమ్యూనికేషన్ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు స్ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే రోజులలో విద్యార్థులు ప్రపంచంలో జరిగే శాంతి భద్రతలు , వాటి బాధ్యతను ఎలా నిర్వర్తించాలో క్లుప్తంగా ఈ కార్యక్రమం ద్వారా



తెలుసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్, నవోదయ విద్యాలయ సమితి, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వై యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ తను ఎన్నో స్కూల్స్ సందర్శించానని, కానీ ఇక్కడ స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిర్వహించిన మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం సాధారణంగా పెద్ద నగరాలలో, పెద్ద స్కూల్స్ లోమాత్రమే నిర్వహించే కార్యక్రమం,ఇక్కడ నిర్వహించడం నిజంగా ఇక్కడి పిల్లలు వారి తల్లిదండ్రులు అదులుష్టవంతులని కొనియాడారు, ఈ కార్యక్రమం ఎలా జరుగుతుందో ప్రతి తల్లిదండ్రి తెలుసుకొనే అవసరం ఉందని తెలియజేశారు. పిల్లలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మిమ్మలను గొప్ప స్థాయిలో చూడాలనే స్కూల్ ఆకాంక్షను ఆ స్థితికి ఎదిగి నిజం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం సర్పంచ్ కళావతి నందునాయక్, స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు ఏనుగు సుభాష్ రెడ్డి, స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, స్లేట్ సీబీఎస్ఈ స్కూల్ ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్, స్లేట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రియా శివ పాల్గొన్నారు.

లంబొదరుడికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రత్యేక పూజలు



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : వినాయక నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని గాజుల రామారం లో చైతన్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబోదరుడు, ప్రథమ పూజ్యుడైన ఆ వినాయకుడి కృపాకటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య వెల్ఫేర్ సొసైటీ సభ్యులు లక్ష్మణ్, శివకుమార్ (లడ్డూ), అఖిల్ సాయినాథ్, రాజశేఖర్, చైతన్య, మహేష్ కుమార్, నిఖిల్, బాబి, మురళీకృష్ణ, బంటి, చింటూ, మల్లికార్జున్, విజయ్ కుమార్, నరేష్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సహస్ర మోదక లక్ష్మీ గణపతి హోమం"లో పాల్గొన్న ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కొంపల్లి లోని ఎన్సీఎల్ నార్త్ నోబెల్ ఎంక్లేవ్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అమ్మవారి ఉపాసకులు రాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన "సహస్ర మోదక లక్ష్మీ గణపతి హోమం" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హాజరై స్వామి వారి విశేషమైన పూర్ణాహుతిలో పాల్గొని గణనాథుడి కృపతో లోకమంత సుభిక్షంగా, ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ గణనాథుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలోకాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీ నాయకులు సురేష్ ను పరామర్శించిన జర్నలిస్టులు



కూసుమంచి,ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండల సిపిఐ ఎంఎల్ ఎన్డీ సీనియర్ నాయకులు కలకొండ సురేష్ ను స్థానిక జర్నలిస్టులు శుక్రవారం పరార్శించారు.ఇటీవల హార్ట్ సర్జరీ చేయించుకున్న అనంతరం డాక్టర్ల సలహా మేరకు స్వగ్రామం జుర్ఖుల్ రావుపేట గ్రామంలోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కలిసి అనారోగ్యానికి గురైన కారణాలను అడిగి తెలుసుకున్నారు.వైద్యుల సలహా మేరకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ,తగిన మందులు వాడాలని,అదే విధంగా ఒత్తిడి లేని జీవన శైలిని కొనసాగించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇరుగు శ్రీను,జిల్లపల్లి వెంకట్,గోవింద వెంకట్,లోకసత్తా మాజీ మండల అధ్యక్షుడు పడిశాల రాము,కలకొండ కల్పన తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాలలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : సుజాతనగర్ మండలంలోని సర్వారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడియా సత్యనారాయణ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు సమక్షంలో గిరిజన తండాల అభివృద్ధికి పంచాయతీలను ఏర్పాటు చేశారని కెసిఆర్ చిత్రపటానికి స్థానికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లావుడియా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆదివాసీ గిరిజనుల తండాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచన చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన పథకాల ప్రవేశపెట్టారని , రిజర్వేషన్లు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వారం వార్డు నెంబర్లు మాలోత్ రాందాస్ నాయక్ ,మాలోత్ కళ్యాణి, నాయకులు మాలోత్ కుమార్ , పెరుగు లక్ష్మీనారాయణ, మాలోతు,చంద్రు, సునావత్ బద్రు, మాలోత్ దేవా, భూక్యా భీముడు, తదితరులు పాల్గొన్నారు.

దినదినాభివృద్ధి చెందుతున్న మధుమాణిక్యం నవనగ క్షేత్రం

*** భక్తిశ్రద్ధలతో జలపాలాభిషేకాలు**

చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం,ముదిమాణిక్యం గ్రామంలో ఇటీవల బయటపడిన, పురాతన విగ్రహాలు , కలభైరవ, నవ నాగ క్షేత్రాము,మానస పరివార దేవతల, దిన దిన అభివృద్ధి గ చెందుతున్న వేల మండపనికి తరలివాస్తున్న చుట్టూ పక్క గ్రామ ల ప్రజలతో నిత్యం పూజలు అందుకుంటున్న నవనాగా క్షేత్రాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో సందర్శించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కొన్ని



రోజుల్లో ఈ క్షేత్రం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, కోరిన కోర్కెలు తీర్చే, కొంగు బంగారం చేసే క్షేత్రంగా మారుతుందని, అందుకుగాను అన్ని వనరులు, సానుకూలంగా ఉన్నాయని, పర్యాటక క్షేత్రంగా అభివృద్ధికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ క్షేత్రాన్ని సందర్శించడం. ఎంతగానో ఆనందాన్ని మనసుకు కలిగించిందని అన్నారు.

పీల్లా పై ఆరోపణలు తగవు : బిఆర్ఎస్ నేతలు

*** ధైర్యముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ కు సిద్ధమా?**

జనగామ, ప్రజాస్ఫూర్తి : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణల పై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఆరోపణలు చేసే ముందు కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని మార్కెట్ మాజీ చైర్మన్ సిద్ధిలింగం అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలతో నిరంతరం ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అయన పేర్కొన్నారు. పల్లా పై చేసిన ఆరోపణల్లో నిజం ఉంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. నియోజకవర్గం లో రూపాయి కూడా పల్లా దుర్వినియోగం చేయలేదన్నారు. రైతులు, యువత సమస్యలపై నిరసనలు చేపడితే పోలీస్‌స్టేషన్లలో పెట్టి వేధిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోకల జామున మాట్లాడుతూ అనవసర విమర్శలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై కాంగ్రెస్ నాయకులు దృష్టి పెట్టాలని సూచించారు. రోడ్ల విస్తరణ, డివైడర్లు, స్ట్రీట్‌లైట్లు,



పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్ హయాంలో జరిగాయని తెలిపారు. జనగామ మున్సిపాలిటీకి గత ఐదేళ్ల లో ఒక కేంద్ర, రెండు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు లభించాయని గుర్తుచేశారు.నిర్మాణం పూర్తయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వెంటనే ప్రారంభించి పేద వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గ్రామకంఠం భూముల పై స్పష్టత ఇవ్వాలి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి మాట్లాడుతూ 50, 60 ఏళ్లుగా ప్రజలు నివసిస్తున్న ఇళ్లను 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల రుణాలు పొందడంతో పాటు రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అధికారులు సమస్యను పూర్తిగా పరిశీలించి ప్రజలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. అభివృద్ధిపై పూర్తి అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకురాలు అనిత అన్నారు. 2014 నుంచి జనగామలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యా, వైద్య రంగాల్లో సేవలు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, కౌన్సిలర్లు ఉడుగుల కిష్టయ్య, సెవెల్ల మధుసూదన్, పానుగంటి సువార్త, ఏనుగుందుల అనూష కృష్ణ, సందుపట్ల మంజుల, మాజీ కౌన్సిలర్లు ముస్యాల దయాకర్, ఉల్లెంగుల నర్సింగ్, నాయకులు మామిడాల రాజు, దామెర రాజు, రామకృష్ణ,గుర్రం నాగరాజు,ఉల్లెంగుల సందీప్, కొమ్మురాజు, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కమ్మదనం
ఉపసర్పంచ్ జగన్, వార్డు మెంబర్ మహేష్

ప్రజాస్ఫూర్తి , షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరుక్ నగర్ మండలం కమ్మదనం గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఉపసర్పంచ్ జగన్ , మహేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో భారత్ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కేసీఆర్ నాయకత్వాన్ని,పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ లో చేరినవారు మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రజలకు నిరంతరం



అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరినవారు:

ఉపసర్పంచ్ జగన్,వార్డు మెంబర్ పి.మహేష్ నాయకులు కె.యాదయ్య, ఇ.కేశవ్,కె.రమేష్, ఎస్.వంశీ, జె.హరి, ఇ.శివ కుమార్, ఇ. యాదగిరి, కె.నవీన్,టి.అభిషేక్, పి.వర్ధన్,పి.మున్నా,జె.లోకేష్, పి.విజయ్, పి.కుశ, పి.బన్ని, బి.చందు మరియు కె.శ్రీశైలం తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కమ్మదనం సర్పంచ్ లత కిరణ్ కుమార్ గౌడ్,గ్రామ కమిటీ అధ్యక్షులు శివగళ్ల రాజు,నాయకులు రాఘవేందర్ రెడ్డి,శ్రీశైలం,శివగళ్ల వెంకట్,చెన్నయ్య గౌడ్,బాల్ రాజ్,నర్సిములు,శివగాళ్ల నర్సిములు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ లో షీ టీం అవగాహన

ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం: కొత్తగూడెం పట్టణంలో గల ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాల నందు విద్యార్థులకు షీ టీం ఎస్ఐ రమాదేవి అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ రాగింగ్, ఈవ్ టీచింగ్ , బ్లాక్‌మెయిలింగ్,అసభ్యకర మెసేజ్‌లు, తప్పుడు ఫోన్ కాల్స్, బహిరంగ ప్రదేశాల్లో వేధింపులు వంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఆమె సూచిస్తూ , షీ టీమ్స్ మహిళలు,



బాలికలకు అండగా ఉంటాయని, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని , పోలీస్ స్టేషన్‌కు వెళ్లేందుకు ఇబ్బంది పడేవారి వద్దకే షీ టీమ్స్ చేరుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని చెప్పారు. ఫోన్, వాట్సాప్ తదితర మార్గాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఎస్ఐ రమాదేవి సూచించారు.ఈ కార్యక్రమంలో భరోసా కో ఆర్డినేటర్ సుమలత ,ఏఎస్ఐ కస్తూరి, పిసి రాంబాబు,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

జగద్గిరిగుట్టలో ఘనంగా లంబోదరుడికి పూజలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో గణేష్‌మండపాలను బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ పాల్గొని లంబోదరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు , మండప నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూ స్నేహ నగర్ కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట కుడకుడ రోడ్ 14వ వార్డు న్యూ స్నేహ నగర్ కాలనీ నందు ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద వార్డ్ కౌన్సిలర్ గాలి సాయికిరణ్ కావ్య దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల రమేష్ ఈద ప్రవీణ్ , సిరివెళ్ల శబరి నాథ్, గాలి శ్రీనివాస్ రమాదేవి దంపతులు , న్యూ స్నేహ నగర్ కాలనీ అభివృద్ధి కమిటి అధ్యక్షులు పుప్పాల వీరన్న, ప్రధాన కార్యదర్శి దామెర్ల లాలయ్య, కోశాధికారి తలిశెట్టి రవి , గౌరవ అధ్యక్షులు చిరగాని యాకయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ లు మందడి శ్రీకాంత్ రెడ్డి , పర్వతపు వీరాచారి,దరావత్ రవి, శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీలో సామూహిక కుంకుమార్చన, అన్నదానం



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవ మండపంలో శుక్రవారం లక్ష్మి గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి సామూహిక కుంకుమార్చన చేశారు. అనంతరం స్వామివారి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వీరు నాయక్, ప్రధాన కార్యదర్శి జోగం తారక రామారావు, కోశాధికారి ఆదాబ్ శ్రీనివాస్‌లు హాజరై అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు లగడపాటి రమేష్ చంద్, వట్టికొండ సాంబశివరావు, మురళి, రామకృష్ణ, గాజుల రామచందర్, వీరాచారి, ప్రవీణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

17 నూతన మీసేవా కేంద్రాలకు అర్హుల జాబితా విడుదల

*** సెప్టెంబర్ 20న రాత పరీక్ష.. హాల్‌టికెట్‌తో హాజరు కావాలి**

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో 17 నూతన మీసేవా కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హుల జాబితాను జిల్లా పరిపాలన విడుదల చేసింది. సెప్టెంబర్ 17 న జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అభ్యర్థులు తమ పేర్లు, వివరాలను "జనగామ జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో" (https://jangaon. telangana.gov.in/?utm_source =chatgpt.com) పరిశీలించుకోవాల ని అధికారులు సూచించారు. అర్హులైన అభ్యర్థులకు సెప్టెంబర్ 20న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గం టల వరకు రాత పరీక్ష నిర్వహించను న్నారు. పరీక్ష ఐడీఓసీ మెయిన్ మీటింగ్ హాల్ లో జరుగుతుంది. అభ్యర్థులు ముందుగానే అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకుని, దాని ప్రింటెడ్ కాపీతో పరీక్షా కేంద్రానికి హాజ రు కావాలి. పరీక్షకు ఆధార్ కార్డుతో పా టు పెన్, రైటింగ్ ప్యాడ్ వెంట తీసుకు రావాలని సూచించారు. నిర్ణీత తేదీ, స మయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవా లని తెలిపారు. అర్హుల జాబితాలో పేరు ఉండటం మాత్రమే మీసేవా కేంద్రం తు ది ఎంపిక లేదా కేటాయింపుకు హక్కు ను కల్పించదని, రాత పరీక్షతో పాటు తదుపరి ఎంపిక ప్రక్రియ నిబంధనల ప్రకారం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ స్పష్టం చేశారు.

జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలి

*** ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : శుక్రవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌పై సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ఇంచార్జి కలెక్టర్ మాట్లడుతూ జిల్లా లో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్ ప్రక్రియ పై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో వాస్తవంగా సాగులో ఉన్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా పంటల సాగు విస్తీర్ణం, పంటల సరళి, సాగు చేయని భూములు తదితర వివరాలపై నమ్మకమైన సమాచారం అందుతుందని అధికారులు తెలిపారు.పంటల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన, పారదర్శకమైన పంట నమోదు చేపట్టి, ప్రభుత్వ పథకాల రూపకల్పనతో పాటు రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలను సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



హత్నూర , ప్రజా స్ఫూర్తి: నస్తీపూర్ గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని నస్తీపూర్ గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్తులకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో కార్యక్రమం కొనసాగగా, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

మెగా ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- **మెగా ఉద్యోగ మేళా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ**
- **చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఈ నెల 27న తంగడపల్లిలో నిర్వహించ తలపెట్టిన మెగా ఉద్యోగ మేళాను మునుగోడు నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మెగా ఉద్యోగ మేళా వాల్ పోస్టర్‌ను చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్ లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 27వ తేదీన ఆదివారం ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో 50కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని, 3,000కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కంపెనీలు, తయారీ రంగం, బీపీఓ, సాఫ్ట్‌వేర్, ఆరోగ్య సంరక్షణ, బ్యాంకింగ్, రిటైల్, మార్కెటింగ్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల గజేందర్, సంగిశెట్టి ధనుంజయ్, సిలివేరు విజయ్, సింగం కృష్ణ, చామల చింటు, సిలివేరు ప్రభాస్, గంజి స్వామి తదితరులు పాల్గొన్నారు.

దోమలపై మున్సిపాలిటీ ఫాగింగ్ ఫైట్

ప్రతి వార్డులో వారానికోసారి ఫాగింగ్



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలో దో మల నివారణ, ప్రజల ఆరోగ్య పరిరక్ష ణే లక్ష్యంగా మున్సిపాలిటీ ఆధ్వర్యం లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాల మణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పట్టణం లోని ప్రతి వార్డులో వారానికి ఒకసారి సాయంత్రం వేళ ఫాగింగ్ నిర్వహించ డంతో పాటు,ఉదయం యాంటీ లార్వా మందులను పిచికారీ చేస్తూ దోమల వృ ద్ధిని అరికడుతున్నట్లు పేర్కొన్నారు. ప్ర జలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవా లని సూచించారు. దోమల వృద్ధికి అవ కాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ము న్సిపల్ సిబ్బందికి సమాచారం అందిం చి సహకరించాలని కోరారు.

నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

మరిపెడ, మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :మహబూబాబాద్ జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్ ఆదేశాలతో, మరిపెడలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని,సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, అతివేగంతో వాహనం నడపరాదని సూచించారు. ఓవర్ లోడింగ్,సిగ్నల్ జంప్ చేయవద్దని, బ్రేకులు, లైట్లు ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు ఖాసీం సాహెబ్,విజయ శాంతి పాల్గొన్నారు

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


- **రాంనగర్, వినాయక నగర్, వెంకటరమణ కాలనీల సందర్శన**
- **వరద నీరు సాఫీగా వెళ్లేందుకు వ్యక్తిగత సిబ్బందితో చెట్లు, మట్టి, చెత్తాచెదారం తొలగింపు**
- **13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: భారీ వర్షాల కురిసే అవకాశం ఉన్నందున 13వ వార్డులోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమంతంగా ఉండాలని వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ సూచించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం భారీ వర్షం కురిసిన నేపథ్యంలో వార్డును కలియతిరిగారు. వార్డులోని లోతట్టు ప్రాంతాలైన రాంనగర్, వినాయక నగర్, జయ భూమి వెంచర్, వెంకటరమణ కాలనీలలోని పరిస్థితిని పరిశీలించారు. ఆయా కాలనీలలో వర్షానికి వరద నీరు నిలవడంతో, వ్యక్తిగత సిబ్బందితో వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. అడ్డుగా ఉన్న చెట్లు, మట్టి కుప్పలు, చెత్తాచెదారంను తొలగింపజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవకుమార్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు. వార్డు ప్రజలు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని, వరద నీటితో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన ఏ సమయంలోనైనా తనును సంప్రదించవచ్చన్నారు.

పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే పీఆర్సీని అమలు చేస్తామని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని ఎన్నికల మేని ఫెస్టోలో ప్రకటించినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు పీఆర్సీ అమలు చేయకపోవడం, సీపీఎస్‌ను రద్దు చేయకపోవడం పట్ల పిఆర్టియు టీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.కూసుమంచిలో శుక్రవారం జరిగిన పిఆర్టియు టీఎస్ కూసుమంచి మండల శాఖ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీఆర్సీ అమలు ఆలస్యం కావడం, సీపీఎస్ కొనసాగడం, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు విడుదల కాకపోవడం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేసి, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన ఎన్నికల హామీలను నెరవేర్చి పీఆర్సీని వెంటనే అమలు చేయడంతో పాటు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వంలో భాగస్వాములైన ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వంగా తన బాధ్యతను నెరవేర్చాలని కట్టా శేఖర్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ కూసుమంచి మండల అధ్యక్షులు ఎస్. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం. సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు, పిఆర్టియు మాసపత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యులు జి. వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.వి. కృష్ణారావు, సాదె వెంకన్న, రాజశేఖర్, మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శులు ఏ. లక్ష్మీనారాయణ, కె. అనంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శోభన్ బాబు, సర్వర్ మియా, కృష్ణ, పాపారావు, కృష్ణవేణి, విజయ, రూపిణి, రవళి, చైతన్య, రాజ్యలక్ష్మి తదితరులు, పిఆర్టియు సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా

*** అదనపు కలెక్టర్ నగేష్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ బాల బాలికలు చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని సూచించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ క్రీడాకారులకు చక్కని తర్ఫీ చేయాలని తద్వారా వాళ్లు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తారని కోరారు.విజయం సాధిస్తే గర్వపడకండి, ఓటమి ఎదురైతే నిరుత్సాహపడకండి. ఓటమి మనకు మన లోపాలను తెలుసుకునే అవకాశం ఇస్తుంది. గెలుపు మనలో మరింత బాధ్యతను పెంచుతుంది.వాలీబాల్‌లో ఒక ఆటగాడి ప్రతిభతో పాటు టీమ్‌వర్క్ చాలా ముఖ్యమైనది. మీ సహచరులను ప్రోత్సహించండి, ఒకరినొకరు గౌరవించండి, కోచ్‌ల సూచనలు పాటించండి. చివరి పాయింట్ వరకు పోరాడే స్ఫూర్తిని కలిగి ఉండండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్.రాజు, శ్రీ సుదర్శనం, పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ నాగరాజు, పిటా టిఎస్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, మధుసూదన్, పి డీ లు, శ్రీధర్ రెడ్డి, మాధవ రెడ్డి దేవేందర్ రెడ్డి, ఎస్ నరేష్ కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమానికి పట్టణ సీఐ మహేష్ హాజరై క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. బాలుర విజేతలు పాపన్నపేట మండలం, కౌడిపల్లి మండలం, హవేలీ గణపురం మండలం, బాలికల విజేతలు పాపన్నపేట, అల్లాదుర్గ్ ,శంకరంపేట్ (ఆర్) లుఉన్నారు.

మహబూబాబాద్ లో బహుజన సంఘాల ధర్నా



మహబూబాబాద్, : ప్రజాస్ఫూర్తి:భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను “కల్పిత నాయకుడు” అంటూ పుస్తకం రాసిన హమారా ప్రసాద్ అలియాస్ అమర ప్రసాద్ పై రాజద్రోహం,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బహుజన,దళిత, గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. వివాదాస్పద పుస్తకాన్ని నిషేధించాలని కోరుతూ, మహబూబాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు.దార్ల శివరాజ్ అధ్యక్షతన, గుగులోతు కిషన్ నాయక్ సారధ్యంలో జరిగిన ఈ ధర్నాలో నాయకులు మాట్లాడుతూ, “అంబేద్కర్ ను కించపరచడం రాజ్యాంగాన్ని కించపరచడమే. హమారా ప్రసాద్ పై ఉపా చట్టం కింద చర్యలు తీసుకోవాలి,” అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుగ్లోత్ భీమా నాయక్,బోడ లక్ష్మణ్ నాయక్,దుద్దేల రామ్మూర్తి, పోలెపాక వెంకన్న, తప్పెట్ల వీరన్న,బోడ రమేష్,నీరుడి సామిల్, బెజ్జ ఐలేష్, కూరాకుల పాల్,సేవాలాల్ వెంకన్న,నందులాల్ నాయక్, పుచ్చకాయల రామకృష్ణ,ములకాల నరేష్, గుగ్లోత్ సూర్య, శివ వర్మ, శాంత కుమార్, చేపూరి గణేష్,చిరంజీవి,విజయ్ కాంత్,ఎడ్ల శ్రీను, ఆంగోత్ చందులాల్, వెంకన్న,తప్పెట్ల చాణిక్య,దారమల్ల నవీన్,బానోతు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

*** గ్రామ ప్రజలందరూ సద్వినియోగించుకోవాలి సర్పంచ్ సన్నిల్ల కవిత.**

గాగిరెడ్డిపల్లి లో ఉచిత వైద్య శిబిరం

చిగురుమామిడి / ప్రజాస్ఫూర్తి :చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సన్నిల్ల కవిత ప్రారంభించారు తదిపరి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకి ఉచిత వైద్య శిబిరం ఎంతో మేలు చేస్తుందని అదేవిధంగా ఈ శిబిరంలో అందించే సేవలు బీపీ షుగర్ థైరాయిడ్ ఈసీజీ రక్త పరీక్షలు ఉచితంగా చేస్తారని ఈ కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని కొనియాడారు కార్పొరేట్ హాస్పిటల్లో ఇవే పరీక్షలకు వేలకు వేలు బిల్లులు అవుతాయని అన్నారు అందుకే ఇలాంటి ఉచిత శిబిరాలలో పరీక్షలు చేయించుకుని తదుపరి ఇచ్చిన మందులను డాక్టర్లు చెప్పిన ప్రకారం వేసుకోవాలని అన్నారు వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో మనం తినే ఆహారాన్ని బట్టి అనేకమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అందుకని ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు ముఖ్యంగా వయసుకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి బిపి షుగర్ థైరాయిడ్ వంటి ఆరోగ్య సమస్యలు చాలా వస్తున్నాయి కాబట్టి వాటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అంతేకాకుండా సీజనల్ వ్యాధులు పట్ల పరిశుభ్రత మరియు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని ఏఎన్ఎం లకు మరియు ఆశాలకు తెలియపరుస్తానామాని అన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు

షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ

బొబ్బిలి చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



ప్రజాస్ఫూర్తి , షాద్ నగర్ : ఫరూఖ్‌నగర్‌లోని బొబ్బిలి చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారాం, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏసిపి లక్ష్మీనారాయణ సూచించారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీలకు అవసరమైన సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటయ్య, శ్రీశైలం గౌడ్, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

*** కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి అండర్ 14, అండర్ 17 బాలబాలికల కబడ్డీ పోటీలను కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్, సర్పంచులు మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్, కటకం వేణు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పైడిమర్రి రంగనాథ్ కటకం రమేష్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్, గుండు రామాంజిగౌడ్, జుట్టుకొండ సత్యనారాయణ, బండ నర్సిరెడ్డి, పరమేష్, మంగళగిరి నాగరాజు, చింతకాయల సైదులు మేకపోతుల అఖిల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ స్థాయి పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మారుతి సుజుకి బాలెనో ప్రారంభం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పవన్ నెక్సా మారుతి సుజుకి షోరూం నందు న్యూ ఏజ్ బాలెనో కారును ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మాజీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతి వారి నుండి వచ్చినటువంటి నూతన మోడల్ బాలెనో ఆటోమేటిక్ సిస్టం తో పాటు ఆరు ఎయిర్ బ్యాగులు, సిఎన్ జి ద్వారా 30 కిలోమీటర్లు, పెట్రోల్ ద్వారా 20 కిలోమీటర్లు మైలేజ్ ఇస్తుందని అన్నారు. బాలెనో మధ్యతరగతి ప్రజలులకు అందుబాటులో ధరల్లో ఉంటూ ఆధునిక సౌకర్యాలతో ఉన్నటువంటి ఈ కారు ప్రజల మన్నలను పొందుతుందని వారు అన్నారు. పవన్ మోటార్స్ వారు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్యాది , కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి పిల్లల రమేష్ నాయుడు, అరవింద్ రెడ్డి, వద్దాసు దేవేందర్, ధర్మా నాయక్ , రవీందర్ వైస్ ప్రెసిడెంట్ , జానీ పాషా షోరూం మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు

హైవే పక్కన చెత్తను తొలగించాలని ఎన్ హెచ్ ఎ ఐ రీజనల్ మేనేజర్ శివశంకర్ కు వినతి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ నుంచి చిట్యాల వరకు హైవేకు ఇరువైపులా చెత్త పొదల్లోని ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారంను తొలగించాలని కోరుతూ నేషనల్ హైవే అథారిటీ రీజినల్ మేనేజర్ శివశంకర్ కు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చింతల సాయిలు వినతిపత్రం సమర్పించారు. చౌటుప్పల్ నుంచి చిట్యాల వరకు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల పొదల్లో వాహనదారులు ప్లాస్టిక్ కవర్లలో చెత్తను తీసుకొచ్చి పడవేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో అ చెత్తాచెదారం దుర్వాసన వెదజల్లుతూ, తద్వారా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతూ, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆ చెత్తాచెదారాన్ని శుభ్రం చేసే బాధ్యత రోడ్డు టాక్స్ వసూలు చేసే వారిదేనని, గతంలో సైతం సంబంధిత కాంట్రాక్టర్ కూలీలతో ఆ చెత్తాచెదారాన్ని తొలగించే వారిని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ రోడ్డుకిరువైపులా చెత్తాచెదారం పేరుకుపోతున్న పట్టించుకోవడంలేదని, అందువల్లే తమ దృష్టికి తీసుకు వచ్చానన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని, ప్రతిరోజు చెట్లపొదల్లోని చెత్తాచెదారాన్ని శుభ్రం చేయాలని విన్నవించారు.

జీ.ఓ 97 రద్దు చేయాలి.. 34వ రోజూ నిరసన



స్టేషన్ ఘన్‌పూర్/జనగామ, ప్రజాస్ఫూర్తి: జీ.ఓ నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్టేషన్ ఘన్ పూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు చేపట్టిన నిరసన దీక్షలు 34వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జీ.ఓ 97కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనను ఉద్ధృతం చేశారు. జీ.ఓ ను వెంటనే ఉపసంహరించుకుని విద్యార్థులు, అధ్యాపకులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 34 రోజులుగా నిరసనలు కొనసాగుతున్నా ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం రాక పోవడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చదువుకోవాల్సిన సమయంలో తమ పిల్లలు నిరసనల్లో పాల్గొనాల్సి వస్తోందని, జాప్యం వారి విద్యా భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందేమోనని ఆవేదన వ్యక్తం చేశారు.

గరిడేపల్లి చెరువులో
నీటి కుక్కల సందడి

*** ఆసక్తిగా తిలకించిన స్థానికులు.. సెల్‌ఫోన్లలో చిత్రీకరణ**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:మండల కేంద్రంలోని గరిడేపల్లి తాళ్లచెరువులో గురువారం నీటి కుక్కలు(ఒటర్లు) సందడి చేశాయి.చెరువులో నీటిపై వేగంగా ఈదుతూ,అప్పుడప్పుడు ఒడ్డు కు వచ్చి సంచరిస్తూ కనిపించడంతో స్థానికులు,అటుగా వెళ్తున్న ప్రజలు ఆసక్తిగా తిలకించారు. పలువురు వాటిని తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు.సాధారణంగా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే నీటి కుక్కలు తాజాగా గరిడేపల్లి తాళ్లచెరువుతో పాటు రావిచెరువు,పొనుగోడు చెరువుల్లోనూ కనిపిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.చెరువుల్లో నీటి లభ్యతతో పాటు వాటికి అవసరమైన ఆహారం సమృద్ధిగా ఉండటం తోనే ఇవి ఈ ప్రాంతాలకు వచ్చినట్లు చెరువు చైర్మన్ చామకూరి దశరథ్ తెలిపారు. అరుదుగా కనిపించే ఈ వన్యప్రాణులు మండల కేంద్రంలోని చెరువుల్లో ప్రత్యక్షం కావడంతో స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.నీటి కుక్కల సంచారానికి ఎలాంటి ఆటంకం కలగకుండా వాటి రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రకృతి ప్రేమికులు, స్థానికులు కోరుతున్నారు.

22ఏ భూముల విచారణకు టీపీసీసీ డిమాండ్



జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లాలో 22 ఏ నిబంధనల కింద నిషేధిత జాబితాలో ఉన్న భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ టీపీసీసీ స్పోక్స్‌పర్సన్ నూక కిరణ్ యాదవ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వినతిపత్రం సమర్పించారు. నిషేధిత భూముల అంశంపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అర్హులైన భూయజమానులకు న్యాయం చేయాలని వారు కోరారు. జిల్లా లోని ప్రముఖ రాజకీయ నేతల ఆస్తుల రికార్డులను రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల ద్వారా పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 22 ఏ భూముల సమస్య పై ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో, 12 అంశాలను పరిష్కరించేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు సెప్టెంబర్ 18న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారని అన్నారు.

రైతుల సమక్షంలోనే భూముల రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

*** రీసర్వే ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న కలెక్టర్ చిత్రా మిశ్రా**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:భూముల రీసర్వేను నిబంధనల ప్రకారం అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కరీంనగర్ ఆర్డీవో షర్మిలతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు జరిగిన పురోగతిపై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరికరాలతో సర్వే చేస్తున్నందున,హద్దుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా రికార్డు చేయాలని ఆదేశించారు.కాగా గ్రామంలో రెండు బృందాలు రీసర్వే నిర్వహిస్తున్నాయని,ఇప్పటివరకు 605ఎకరాల సర్వే పూర్తయిందని తహసీల్దార్ కనకయ్య కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఉల్లంపల్లిలోని ఓదెల మల్లన్న గుట్ట వద్ద ఆయిల్ పామ్ నర్సరీ ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు.ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన వివరాలను ఆర్డీవో షర్మిల,తహసీల్దార్ కనకయ్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రోటోకాల్ పాటిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నర్సరీ ఏర్పాటు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కనకయ్య,సర్పంచ్ అలువాల శంకర్,ఆర్ఐ నాగరాజు,సర్వే సిబ్బంది,పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల భద్రతకు 'సీసీ' నిఘా

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

*** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కెమెరాల ఏర్పాటుకు రూ.1.50 కోట్ల మంజూరు.**




జనగామ,ప్రజాస్ఫూర్తి : గ్రామాల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి కెమెరాల ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ 1.50 కోట్లు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాల్లో రెండు కెమెరాల చొప్పున ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జాతీయ రహదారులు, మండల కేంద్రాల పరిసరాల్లో పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేబుల్ నెట్ వర్క్, ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్, వీడియో వాల్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మొత్తం ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలు,సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఈ టెండర్ విధానంలో పారదర్శకంగా చేపట్టాలని, జి.ఓ. నెం.52 (I&PR) నిబంధనల మేరకు టెండర్ నోటిఫికేషన్ జారీ చేసి సంబంధిత వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఆదేశించారు. సమావేశంలో డీపీఓ వెంకట్‌రెడ్డి, ఏసీపీలు భీమ్‌శర్మ, నర్సయ్య, పోలీసు అధికారులు, డీ సెక్షన్‌సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీ సెక్షన్ సూపరింటెండెంట్ ఫణికిశోర్,ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

గోపనపల్లిలో పక్కకు ఒరిగిన నాలుగంతస్తుల భవనం

*** అంజయ్యనగర్ ఘటన మరువకముందే మరో కలకలం**

*** అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**





శేరిలింగంపల్లి,ప్రజాస్ఫూర్తి : కొండాపూర్ అంజయ్యనగర్‌లో భవనం కూలిన ఘటన మరువకముందే గోపనపల్లిలో మరో భవనం ప్రమాదకరంగా ఒకవైపునకు ఒరిగిపోవడం కలకలం రేపింది. గోపనపల్లిలోని ఎన్టీఆర్ నగర్‌లో కేవలం 30 నుంచి 40 గజాల విస్తీర్ణంలో నిర్మించిన నాలుగంతస్తుల భవనం ఒకవైపునకు ఒరిగిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.ఇరుకైన స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం వల్లే ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవనం మరింతగా ఒరిగిపోతే పక్కనే ఉన్న ఇళ్లు,ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. గోపనపల్లిలో ఒరిగిన భవనాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి, నిర్మాణ అనుమతులు, భవన నిర్మాణ నిబంధనల అమలుపై వివరాలు సేకరించనున్నట్లు తెలిసింది.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే ప్రమాదకర నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతకు ముప్పుగా మారే అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పోలీసు ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ప్రారంభం



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్‌ను దృష్టిలో ఉంచుకుని భూపాలపల్లి జిల్లా యువతకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న 75 రోజుల ఉచిత డేస్ స్కాలర్ కోచింగ్ శుక్రవారం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్‌తో కలిసి శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న జిల్లా యువతకు ఉచిత శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. అందుబాటులోకి వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణ, పట్టుదలతో శిక్షణ పొంది లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ జిల్లా యువత పోలీసు ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతోనాణ్యమైన శిక్షణ అందించేందుకు 75 రోజుల ఉచిత డేస్ స్కాలర్ కోచింగ్ ప్రారంభించినట్లు తెలిపారు.పోలీసు ఉద్యోగం సాధించడం ద్వారా యువతకు మంచి భవిష్యత్తుతో పాటు కుటుంబానికి ఆర్థిక భరోసా, సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. ''ఈరోజు మీరు పడే కష్టం రేపు మీ కుటుంబ భవిష్యత్తును మార్చగలదు'' అని అభ్యర్థులను ప్రోత్సహించారు. శిక్షణను సీరియస్‌గా తీసుకుని క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.రాత పరీక్షతో పాటు శారీరక దారుఢ్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 75 రోజుల శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఎక్కువ మంది యువత పోలీసు ఉద్యోగాలు సాధించి కుటుంబాలకు, భూపాలపల్లి జిల్లాకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్‌కుమార్, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, భూపాలపల్లి సబ్‌డివిజన్ డీఎస్పీ సంపత్‌రావు, సీఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన యువకుడు అనుమానాస్పద మృతి!

*** కోలుకొండ గుట్టల్లో కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యం.. ఆత్మహత్యా? హత్యా?**



పాలకుర్తి/జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లా పాలకుర్తి మండలం బిక్యా నాయక్ తండాకు చెందిన ప్రేమ్‌కుమార్ (25) అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. కుటుంబ కలహాల నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన ప్రేమ్‌కుమార్. రెండు రోజుల క్రితం జనగామ బస్టాండ్ పరిసరాల్లో కనిపించినట్లు స్థానికులు తెలిపారు. అయితే దేవరుప్పుల మండలం కోలుకొండ గుట్టల్లో ప్రేమ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. మృతదేహం కుళ్లిపోయి ఉండటంతో పాటు ముఖం నల్లగా మారి దుర్వాసన రావడంతో ఘటన పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఆత్మహత్యా? లేక మరేదైనా కారణమా? అనే కోణంలో చర్చ జరుగుతోంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఆ సుపత్రికి తరలించారు.ప్రేమ్‌కుమార్ మృతికి అసలు కారణం ఏమిటన్నది పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

28 ప్యాకేజీ కి 500 కోట్ల రూపాయల నిధులు ఇవ్వండి

*** పలుమార్లు అసెంబ్లీలో విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు**

*** శాసనసభలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



ప్రజాస్ఫూర్తి, భైంసా: నియోజకవర్గంలో 50 వేల ఎకరాల కు సాగునీరు అందించడమే లక్ష్యంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి,కలలు గన్న 28 ప్యాకేజీ పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాయని నిధులు ఇవ్వాలని పలుమార్లు అసెంబ్లీ లో విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శుక్రవారం అసెంబ్లీ లో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడారు.శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్ కోసం మా నియోజకవర్గ రైతులు ఎంతో భూమిని కోల్పోయారని, అయినా ముధోల్ నియోజకవర్గాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. 28 ప్యాకేజీ కి 500 కోట్ల రూపాయల నిధులు ఇస్తే అసంపూర్తి గా ఉన్న ప్రాజెక్ట్ పనులు పూర్తి అయి రైతంగానికి సాగునీరు అందుతుందన్నారు. అదే విధంగా పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ కు 80 కోట్ల నిధులు వెచ్చించి పనులు పూర్తి చేసినా ప్రస్తుతం ట్రాన్స్ఫార్మర్లకు, విద్యుత్ సరఫరాకు 2కోట్ల 20 లక్షల రూపాయల నిధులు అవసరమని తక్షణం నిధులు విడుదల చేస్తే 5 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

అపోలో ఫార్మసీలో 55 ఉద్యోగాలు

*** 22న జాబ్‌మేళా.. భూపాలపల్లిలో 5, హైదరాబాద్‌లో 50 పోస్టులు**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 22న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి జి. మాధవతి తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎఫ్3 బ్లాక్‌లో ఉదయం 11 గంటలకు జాబ్‌మేళా జరుగుతుందని పేర్కొన్నారు. అపోలో ఫార్మసీలో మొత్తం 55 ఖాళీల భర్తీకి ఈ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, అప్రెంటిస్‌షిప్ పోస్టులు ఉన్నాయని, పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.అర్హతలు: ఫార్మసిస్ట్ పోస్టుకు డి/బి/ఎంఫార్మసీతో పాటు పీసీఐ సర్టిఫికెట్ ఉండాలి. ఫార్మసీ అసిస్టెంట్‌కు ఎస్ఎస్సీ/ఇంటర్/డిగ్రీతో మెడికల్ స్టోర్ అనుభవం ఉండాలి. అప్రెంటిస్‌షిప్ పోస్టులకు ఎస్ఎస్సీ/ఇంటర్/డిగ్రీ అర్హతగా నిర్ణయించారు. నెలకు రూ.12,500 నుంచి రూ.25 వేల వరకు వేతనం, అర్హతలు, అనుభవాన్ని బట్టి సీటీసీ ఉంటుందని తెలిపారు. ఉద్యోగ స్థలాలు భూపాలపల్లిలో 5, హైదరాబాద్‌లో 50 ఉన్నట్లు వెల్లడించారు.అర్హత ఉన్న నిరుద్యోగ యువత విద్యార్హతల సర్టిఫికెట్లతో జాబ్‌మేళాకు హాజరుకావాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి కోరారు. ఇతర వివరాలకు 9502468800 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

భైంసాలో ఘనంగా గణేష్ లడ్డూ వేలంపాట



ప్రజాస్ఫూర్తి,భైంసా: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "విద్యుత్ గణేష్ మండలి - భైంసా 2026"లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండలిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా గణపతి లడ్డూ వేలంపాటను ఘనంగా నిర్వహించారు.ఈ వేలంపాటలో విద్యుత్ శాఖకు చెందిన ఉద్యోగులు, అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని గణపతి స్వామి లడ్డూను భక్తితో వేలంలో దక్కించుకున్నారు.గణపతి లడ్డూ రూ.37,000లు పుండలిక్ లైన్ ఇన్‌స్పెక్టర్,కుబీర్ సెక్షన్,గణపతి నోట్‌బుక్ & పెన్ రూ.13,100/ జగదీష్ లైన్‌మన్, ముధోల్ సెక్షన్ ,గణపతి కండువా ₹3,100/దేవిదాస్, లైన్‌మన్, కుబీర్ సెక్షన్ మొత్తం వేలం ద్వారా సమకూరిన మొత్తం: ₹53,200/విద్యుత్ శాఖ ఉద్యోగులు తమ విధుల్లో నిబద్ధతతో పనిచేయడంతో పాటు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ఐకమత్యంతో పాల్గొంటూ "సేవ - భద్రత - సమైక్యత"కు ప్రతీకగా నిలుస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.విద్యుత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. గణపతి లడ్డూ,నోట్‌బుక్-పెన్, కండువా వేలంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో విరాళాలు అందించిన ఉద్యోగులను మండలి నిర్వాహకులు అభినందించారు.విద్యుత్ గణేష్ మండలి - భైంసా 2026 ఉత్సవాలను విజయవంతం చేయడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాభిప్రాయంతోనే ఆర్యుబి నిర్మాణం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజ్‌గిరి, ప్రజాస్ఫూర్తి : మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని వినాయక్‌నగర్, చంద్రగిరి కాలనీల్లో ప్రతిపాదించిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రైల్వే, ఎంఎంసీ ప్రాజెక్టు అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక్‌నగర్‌లో ప్రతిపాదించిన 90 అడుగుల వెడల్పు ఆర్యుబి నిర్మాణం వల్ల పెద్ద సంఖ్యలో ఇళ్లకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయంగా 60 అడుగుల వెడల్పుతో ఆర్యుబి నిర్మించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను కోరారు. స్థానికులు అంగీకరిస్తే 60 అడుగుల ఆర్యుబి నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అయితే స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తే 90 అడుగుల వెడల్పుతో ఆర్యుబి నిర్మాణం జరగకుండా చూస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా చంద్రగిరి కాలనీ మీదుగా ప్రతిపాదించిన ఆర్యుబి నిర్మాణంపై కూడా అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ ప్రాంతంలో ఆర్యుబి నిర్మిస్తే బస్సుల రాకపోకలకు ఫీజిబిలిటీ ఉండదని, స్థానికులు సైతం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని చంద్రగిరి కాలనీలో ప్రతిపాదించిన ఆర్యుబి ను విరమించుకోవాలని రైల్వే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిప్యూటీ సీఈ మల్లికార్జున్, ఎస్ఎస్ఈ వేణు, ఎంఎంసీ ప్రాజెక్టు అధికారులు సీఈ శ్రీనివాస్, ఈఈ రోహిణి, డీఈ రేణుక, ఏఈ సుజిత్, బీఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, తులసి సురేష్, ఫరీద్, విజయ్ రెడ్డి, ఎం.ఆర్. శ్రీనివాస్, బాలకృష్ణ, సాయి, స్థానిక కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి పూజలో నర్సింగ్ యాదవ్



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : ఎల్లమ్మ బండలో వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుడి పూజా కార్యక్రమంలో నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వినాయక భక్త బృందం నిర్వాహకులు చిన్నాల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సంపత్, రవి, యాకయ్య గౌడ్, భవాని, శ్రీకాంత్, రాము, కృష్ణ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వినాయక మండపం వద్ద ఘనంగా అన్నదానం, రక్తదాన శిబిరం



కూకట్‌పల్లి,ప్రజాస్ఫూర్తి: వినాయక చవితి సందర్భంగా కూకట్‌పల్లిలోని వినాయక మండపం వద్ద బజరంగ్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుర్మయ్య గారి నవీన్ ఎమ్మెల్సీ, ప్రముఖ వ్యాపారవేత్త కె. కొండల్‌రావు సౌజన్యం అందించారు.వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, భక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బజరంగ్ వినాయక భక్త బృందం సభ్యులు సుదర్శన్‌రావు, కార్తీక్‌రావు, సురేష్, భాస్కర్, పాలమూరు మాణిక్‌రెడ్డి, మోలుగు శ్రీను, ఎంఎస్‌పీ రావు, అస్రావు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి స్థానిక భక్తులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదానంలో పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల సన్నాహక సమావేశంను జయప్రదం చేయండి



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 7.వ మహాసభలు డిసెంబర్ 26,27 28 తేదీలలో కొత్తగూడెం లో జరిగే సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మహాసభల విజయవంతం కొరకు ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయడం కొరకు సన్నాహక సమావేశంను విద్యానగర్ కాలనీ లో గల శ్రీరామా ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మేయర్ మూడ్ గణేష్ , డిప్యూటీ మేయర్ లలిత కుమారి విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయితీ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాజీ ఎమ్మెల్సీ, అలుగుబెల్లి నర్సిరెడ్డి , యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గ భవాని , ఎం రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి లక్ష్మారెడ్డి , ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఆఫీస్ బేరర్లు పాల్గొంటారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు, పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులు, విద్యా రంగ శ్రేయోభిలాషులు హాజరవుతారు కావున సమావేశంలో జయప్రదం చేయాలని ఆయనకు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రాజయ్య, కోశాధికారి వెంకటేశ్వర్లు(ఎస్ వి) , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తాం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 4వ వార్డు గాంధీపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, షూ, బై, బెల్ట్ లను మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ శుక్రవారం పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు.పేద విద్యార్థుల సంక్షేమానికి,ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, హెచ్ఎం హలియా నాయక్, ఉపాధ్యాయులు రాంజీ,షహెదా బేగం, ఆర్పీలు మల్లికాంబ, పిర్జానా,విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను శోభాయమానంగా నిర్వహించాలి

*** జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



ప్రజా స్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా అబ్దుల్లాపూర్ గ్రామంలో ప్రతిష్టించిన మోక్ష (కర్ర) గణపతిని శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు జిల్లా ఎస్పీని శాలువాతో సన్మానించి, మోక్ష (కర్ర) గణపతి ప్రత్యేకతలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మోక్ష (కర్ర) గణపతిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిస్తూ పోలీసులకు సహకరిస్తున్న అబ్దుల్లాపూర్ గ్రామ ప్రజలను జిల్లా ఎస్పీ అభినందించారు.అనంతరం జిల్లా ఎస్పీ గ్రామ ప్రజలతో కలిసి సెల్ఫీ తీసుకుని, వారితోఆత్మీయంగాముచ్చటించారు.

—టేగాంలో స్వయంభూ కొరడి గణపతి దర్శనం.తదుపరి జిల్లా ఎస్పీ మాటేగాం గ్రామంలోని స్వయంభూ కొరడి గణపతి దేవాలయాన్ని దర్శించుకుని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, గణపతి ప్రత్యేకతలను స్థానికులు జిల్లా ఎస్పీకి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపిఎస్తో పాటు భైంసా ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ సీఐలు రవీందర్ నాయక్, మల్లేష్, , ప్రవీణ్, ఎస్ఐ సుప్రియ,ఏస్ ఐ ప్రదీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


పెండెం బిక్షం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన కోదాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు తండ్రి పెండెం బిక్షం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి శుక్రవారం అప్పన్నపేట గ్రామానికి చేరుకుని పెండెం బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పెండెం బిక్షం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఈ విషాద సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అనంతరం పెండెం బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి పెండెం బిక్షం మృతి పట్ల ఎమ్మెల్యే నలమాల పద్మావతి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబంలో పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని అన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. పెండెం బిక్షం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విషాద సమయంలో అండగా ఉంటాం కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే పద్మావతి సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ కటకం రమేష్ సర్పంచులు గుండు రామాంజిగౌడ్ కటకం వేణు నందిపాటి కవిత జానయ్య మాజీ సర్పంచ్ ఎడవెల్లి చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ బిక్షం పరమేష్ ఎస్.కె చాంద్ ఎడవెల్లి బాల సైదులు బత్తిని అంజయ్య పెండెం మహేష్ వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు, బంధువులు,అభిమానులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్ కుటుంబం వందల ఎకరాల భూముల పై సమాధానం చెప్పాలి

*** నూక కిరణ్ యాదవ్.**



జనగామ, ప్రజాస్ఫూర్తి: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశానికి టీపీసీసీ అధికార ప్రతినిధి నూక కిరణ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి, 22ఏ భూములపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ అమలు, వీఆర్ ఓ వ్యవస్థ రద్దు తదితర మార్పుల నేపథ్యంలో భూ రికార్డుల్లో జరిగిన మార్పులపై సమగ్ర పరిశీలన అవసరమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములపై పాత రికార్డులు, ప్రస్తుత రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలు, రెవెన్యూ పత్రాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేట్ భూములకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై చట్టబద్ధమైన విచారణ జరపాలని కోరారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రజలు మరి చిపోలేదన్నారు.అభివృద్ధి పేరుతో ప్రజా ధనాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. గతంలో సుమారు 7 లక్షల ఎకరాల ప్రైవేట్ భూములు నిషేధిత జాబితాలో ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని సుమారు 3 లక్షల ఎకరాలకు తగ్గించి ప్రజలకు న్యాయం చేసిందన్నారు. 2004లో కేసీఆర్ ఆస్తులు ఎంత ఉండేవని, ప్రస్తుతం ఆయన కుటుంబం వద్ద వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసర భూములపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో భూ వివరాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందన్నారు. దళితులకు కేటాయించిన అసైన్డ్ భూముల విషయంలోనూ గత ప్రభుత్వ హయాంలో అన్యాయం జరిగిందని నూక కిరణ్ యాదవ్ ఆరోపించారు. ఫామ్‌హౌస్ పరిసర భూముల వ్యవహారంలో దళితులను అవమానించేలా వ్యవహరించారని విమర్శించారు. ధరణి పేరుతో తెలంగాణ రైతుల భూముల రికార్డులను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో వైటీడీఏ సభ్యులు లకావత్ లక్ష్మీ నారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్,డీసీసీ నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఉండ్రాలయ్యా... దండాలయ్యా

*** మండపాలలో ప్రత్యేక కుంకుమ పూజలు**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : చుంచుపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రతి వాడలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపాలలో ఐదో రోజు శుక్రవారం కావడంతో ప్రత్యేక కుంకుమ పూజలు, అర్చనలు నిర్వహించారు . వీటిలో భాగంగా సారయ్య కాలనీలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపంలో మహిళలు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. వినాయకుని దయవల్ల విఘ్నాలను తొలగించి,సుఖ సంతోషాలు , ఆయురారోగ్యాలు , అష్టైశ్వర్యాలు ప్రసాదించే విగ్నేశ్వరుని అనుగ్రహం కోసం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.మండపకమిటీ సభ్యులు మహిళలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.అనంతరం కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి,ప్రజాస్ఫూర్తి : చంద్రగిరి కాలనీలో అంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండపం వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు మంగేష్, ఓం ప్రకాష్, సాయిసురేష్, గోపాల్, త్రుకేష్, జ్యోతిమై, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ పాఠశాలల్లో బోధన తీరు మెరుగుపడాలి



డోర్నకల్, మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: డోర్నకల్ మండలంలోని ఎంపీపీఎస్,కేజీబీవీ పాఠశాలలను జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదుల్లో విద్యార్థుల చదవడం, రాయడం,సబ్జెక్టుల పరిజ్ఞానాన్ని స్వయంగా పరీక్షించి, ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. లీప్ ప్రోగ్రాం ద్వారా ఇంగ్లీష్ బోధన అమలు కాకపోవడంపై ఎంఈవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు.యాక్టివ్ పార్టిసిపేషన్ తో బోధించాలని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పాఠశాల ఆవరణ, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.కేజీబీవీలో విద్యార్థినుల హాజరు, పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,వారి ఉన్నత చదువుల లక్ష్యాలపై ఆరా తీసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఈవో శ్రీరాములు,జీఈసీవో గాయత్రి,ఎంఈవో లక్ష్మా, స్పెషల్ ఆఫీసర్ మున్ని, ఎంఆర్పో రాఘవ రెడ్డి,వైస్ చైర్మన్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

జీఓ 58 పేదల ఇళ్లకు హక్కులు కల్పించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే మురళి నాయక్ విజ్ఞప్తి



హైదరాబాద్, మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జీఓ 58 కింద ఇళ్లు నిర్మించుకున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్యే డా. మురళి నాయక్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.

మున్సిపాలిటీలో సుమారు 1,600 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని,50 నుంచి 70 గజాలలో నివసిస్తున్న పేదలకు న్యాయం చేయాలని అన్నారు.మహబూబాబాద్ మున్సిపాలిటీకి 1,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,అందులో కొత్తబజార్ కు 500, మిగతా ప్రాంతాలకు 1,000 ఇళ్లు ఇవ్వాలని కోరారు.గత ప్రభుత్వం ఇచ్చిన రూ.12 లక్షలతో పంచాయతీ భవనాలు అసంపూర్తిగా మిగిలాయని,వాటికి అదనపు నిధులు ఇవ్వాలని, ఏజెన్సీలో అటవీ సమస్యలను తొలగించి ఇళ్ల నిర్మాణానికి అడ్డంకులు తీసివేయాలని విజ్ఞప్తి చేశారు.

రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్

ప్రజాస్ఫూర్తి, భైంసా : రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్‌కు హాజరైన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్,శ్రీ రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోహన్‌రావు పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్,ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన ఆహారం, మంచి సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వాహకులు,కుటుంబ సభ్యులు,స్థానిక ప్రముఖులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాల నిర్వహకుల బాధ్యత గొప్పది

* శిష్యుడి విజయమే.... గురువుకు అతిపెద్ద గౌరవం
* బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్
* ట్రపసాఆధ్వర్యంలో 150 మంది ఉపాధ్యాయులకు సత్కారం





(ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్) : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని "తెలంగాణ గుర్తింపు పొందిన అఫడబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రాపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో గురు సన్మాన్ పురస్కార్ 2026 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గాజులరామారం లోని పద్మావతి కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ లోని ప్రయివేట్ పాఠశాలలో పనిచేస్తున్న 150 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతూ, క్రమశిక్షణతో కూడిన బంగారు భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలా కృషి అభినందనీయమని, శిష్యుడి విజయమే గురువుకు అతిపెద్ద గౌరవమని,అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీయులు గా అవార్డులు పొందిన ఉపాధ్యాయులపై విద్యార్థులను సన్మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత నేటి నుండి రెట్టింపు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, బిర్రు ఆంజనేయులు, ట్రపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ చైర్మన్ కోలా వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గద్దమీది బాలరాజు, సిహెచ్ నరసింహులు, నరసింహులు గౌడ్, శ్యాం, పద్మ, ఆంజనేయులు, వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్ , పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, పలువురు నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









ఫార్ములాఈ పై కాంగ్రెస్ అక్రమ కేసులను న్యాయస్థానంలోనే తేల్చుకుంటాం:కేటీఆర్

* నాంపల్లి ఏసిబీ కోర్టులో ఫార్ములా-ఈ అక్రమ కేసు విచారణ
* హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
* ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి ,షాద్ నగర్: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారిపై పెట్టిన అక్రమ కేసుల పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పచ్చి అబద్దాలు, చిల్లర మాటలతో కాంగ్రెస్ నాయకులు తమపై మళ్లీ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తోందని ఆరోపించారు.

పెట్టుబడులు చెడగొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం:

పక్కరాష్ట్రాల ముఖ్యమంత్రులు విదేశీ మోటార్ రేసింగ్ ఈవెంట్లకు వెళ్తూ తమ ప్రాంతాలకు వందల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తుంటే, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్‌కు తీసుకువచ్చిన అంతర్జాతీయ 'ఫార్ములా ఈ' రేసింగ్ ఈవెంట్‌ను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలను, అభివృద్ధిని పక్కనబెట్టి, తాము తెచ్చిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రద్దు చేయడమే కాకుండా.. రివర్స్‌లో తమపైనే అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్ దివాళాకోరుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

*** న్యాయవ్యవస్థపై మాకు నమ్మకముంది:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా భయపడే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. "మాకు దేశ న్యాయవ్యవస్థపై అపారమైన నమ్మకం ఉందని,కాంగ్రెస్ పార్టీ పన్నుతున్న రాజకీయ కుట్రలను, అక్రమ కేసులను న్యాయస్థానంలోనే లీగల్‌గా తేల్చుకుంటాం" అని ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ప్రజల ముందు ఉంచుతామని, కాంగ్రెస్ వైఫల్యాలపై లీగల్‌గా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు.

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

వికారాబాద్, ప్రజాస్ఫూర్తి : వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.10 అనంతగిరిపల్లిలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలతో పాటు, చిన్నపిల్లలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేసిన చిన్నారి వినాయక మండపాన్ని వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీజెఎంయు అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. చిన్నపిల్లల భక్తిని, వారి ఉత్సాహాన్ని ప్రత్యేకంగా అభినందించి, వారికి ఆశీర్వదించారు. చిన్న వయస్సులోనే భక్తి మార్గంలో ఉండడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మురళి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యా నాయక్. బాలరాజు , నంది అంజయ్య. శేఖర్.సభ్యులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

ఫరూక్‌నగర్ హైస్కూల్లో ఎన్‌సీసీ విద్యార్థులకు టీబీ ముక్త భారత్‌పై అవగాహన

* షాద్ నగర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్: ఫరూక్‌నగర్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా టీబీ ముక్త భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తులు, సంస్థలు, యువత, విద్యాసంస్థలు టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.క్షయవ్యాధి మైకోబ్యాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ముఖ్యంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని తెలిపారు.దీర్ఘకాలంగా దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపించవచ్చని చెప్పారు. రెండు వారాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు ఉన్నవారు తప్పనిసరిగా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎన్‌సీసీ విద్యార్థులు టీబీపై అవగాహన ర్యాలీలు నిర్వహించడం, పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రచారం చేయడం, కుటుంబాలు మరియు పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానితులను ఆరోగ్య కేంద్రాలకు వెళ్లేలా ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని శ్రీనివాసులు తెలిపారు. టీబీ రోగుల పట్ల వివక్ష చూపకుండా వారికి సహకరించాలని, చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా పూర్తిగా కొనసాగించేలా ప్రోత్సహించాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ టీబీకి ప్రస్తుతం సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు మందులను సరైన మోతాదులో, నిర్ణీత కాలం పాటు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. వ్యాధి తీవ్రతను బట్టి సాధారణంగా ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం చికిత్స కొనసాగవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, టీబీ సూపర్‌వైజర్ రవికుమార్, పాఠశాల ఎన్‌సీసీ మాస్టర్ విష్ణువర్ధన్, పీపీ యూనిట్ ఆశా కార్యకర్తలు, ఫరూక్‌నగర్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా ప్రతి నెలా సోషల్ ఆడిట్ నిర్వహించాలి

* ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు

భువనగిరి, ప్రజాస్ఫూర్తి:శుక్రవారం మినీ మీటింగ్ హాల్ లో ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి నిఘా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు, రేషన్ బియ్యం పంపిణీ, ఈకేవైసీ, రేషన్ కార్డులు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు తమ పరిధిలో అవకతవకలను గుర్తించినట్లయితే డీజీఆర్ఓ కు రాతపూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 2,52,265 రేషన్ కార్డులు, 7,95,106 యూనిట్లు ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు 15,104 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించగా, ఇప్పటివరకు 84 శాతం పంపిణీ పూర్తయిందన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లడుతూ బియ్యం పంపిణీ మొత్తం ఈపీఓఎస్ విధానం ద్వారానే జరుగుతోందని, 83.39 శాతం ఈకెవైసీ పూర్తయిందని తెలిపారు.2026 సంవత్సరంలో ఇప్పటివరకు నిత్యావసర సరుకుల చట్టం కింద 30కేసులు, ఎల్పీజీ అక్రమ వినియోగంపై 27 కేసులు, పీడీఎస్ నిబంధనల ఉల్లంఘనపై 3 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జనవరి 2025 నుంచి ఇప్పటివరకు 37,692 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, అలాగే 94 రేషన్ షాపుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వెల్లడించారు.సోషల్ వెల్ఫేర్ అధికారి మాట్లాడుతూ హాస్టళ్లలో వినియోగిస్తున్న కమర్షియల్ సిలిండర్ల స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లు మంజూరు చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ కట్టెల పొయ్యిలపై వంట చేస్తున్న హాస్టళ్లు, పాఠశాలలకు ఎల్పీజీ సిలిండర్లు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో , రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి , జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ , విజిలెన్స్ కమిటీ సభ్యులు, రేషన్ డీలర్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సోపుటప్ రాజకీయాలను మానుకోవాలి

* మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్




గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి . గత30 స"లుగా ఈ ప్రాంత ప్రజల ఓట్లతో వివిధ పదవులు అనుభవిస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూ నయవంచక పాలన చేస్తున్నారని బిఆర్ఎస్ మాజీ మండలపార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ ఆరోపించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల సుమారు 16 సిమెంట్ కంపెనీలు ఉండగా స్థానికులకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేక హైదరాబాద్ విజయవాడ గుంటూరు పరిసర ప్రాంతాల్లో హోటల్లో పనిచేస్తూ ఆటోలు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారని, సిమెంట్ కంపెనీలను తన ఎన్నికల ఫండ్ కోసం ఉపయోగించుకుంటున్నారని కృష్ణా నాయక్ ఆరోపించారు. స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలలో ఎంతమందికి ఏ ఉద్యోగాలు ఇచ్చారో ఇప్పటివరకు ఒక లెక్క లేదని సిఎస్ఆర్ ఫండ్ మినరల్ ఫండ్ ఏమయ్యాయో కూడా అర్థం కావట్లేదని దీనిపై వెంటనే ఉత్తంకుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని సుమన్ డిమాండ్ చేశారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేయడం ఉత్తమ్ కుమార్ రెడ్డికె సాధ్యమని ఆరోపించారు. ఉత్తంకుమార్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో డేటాతో సహా బయటపెట్టి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజనులు మోసం చేసుకుంటా తన వెంట తిప్పుకొని ఏ ఒక్క గిరిజన గిరిజనులకు తగిన పదవులలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని గిరిజనుల మీద ప్రేమ ఉంటే కార్పొరేషన్ చైర్మన్ లలో ఎమ్మెల్సీ పదవులలో గిరిజనులకు అవకాశం కల్పించాలని వారు అన్నారు కేవలం వారి స్వార్థం కోసం గిరిజనులను ఓటు బ్యాంకు వాడుకుంటున్నారని వారు చెప్పారు తక్షణమే ఉత్తంకుమార్ రెడ్డి సోపుటప్ రాజకీయాలు మానుకోవాలని వారు కోరారు.

నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే బాధ్యతను మంత్రి కోమటిరెడ్డి తీసుకోవాలి

* ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం

ప్రజా స్ఫూర్తి, నల్లగొండ : నల్లగొండలో 30 ఏళ్లుగా ఇంటి స్థలం పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలమిచ్చే బాధ్యతను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం టి యూడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలను శుక్రవారం నాడు కలెక్టరేట్ ఎదుట ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూనే తమ కుటుంబంలో బాధలు ఉన్నప్పటికిని, కుటుంబ సభ్యులకి అనారోగ్యం ఉన్నప్పటికిని బయటికి చెప్పుకోకుండా ఈరోజు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుంటారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు నల్లగొండలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఏమి ఇబ్బంది ఉందని ప్రశ్నించారు. రాబోయే శాసన మండలి సమావేశాల్లో కూడా ఓసారి ప్రత్యేకంగా నల్లగొండ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు.



రణబాలి నుంచి క్రేజీ అప్డేట్..

షూటింగ్ గురించి డైరెక్టర్ పోస్ట్..

టాలీవుడ్ మోస్ట్ లవబుల్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ రణబాలి. పెళ్లి తర్వాత వీరిద్దరు కలిసి నటిస్తున్న ఫస్ట్ మూవీ కావడంతో ఈ చిత్రాన్ని చూసేందుకు జనాలు తెగ వెయిట్ చేస్తున్నారు. భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకున్నాయి. ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే ఈ మూవీ నుంచి విడుదలైన ప్రతి చిన్న అప్డేట్ క్షణాల్లో వైరల్ అయ్యాయి. ముఖ్యంగా ఏందయ్య సామీ సాంగ్ యూట్యూబ్, సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇక ఇప్పుడు ఈ మూవీ గురించి డైరెక్టర్ రాహుల్ క్రేజ్ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా చిత్రీకరణకు గుమ్మడి కాయ కొట్టినట్లు తెలుపుతూ తన ట్విట్టర్ ఖాతాలో ఓ ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. తన సినిమా టీమ్ మొత్తాన్ని ఒక్కచోటికి చేర్చి "అలుపెరుగని సైన్యం" అంటూ ఆ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు డైరెక్టర్ రాహుల్. భారీ అంచనాల మధ్య ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ చేయనున్నారు. అక్టోబర్ 16న దసరా కానుకగా అడియన్స్ ముందుకు తీసుకురానున్నారు. గీత గోవిందం, డియర్ కామ్రేడ్ వంటి చిత్రాల తర్వాత విజయ్, రష్మిక కాంబోలో వస్తున్న సినిమా ఇది. ఇందులో రష్మిక పాత్రకు జయమ్మ అని తన తల్లి పేరు పెట్టుకున్నట్లు ఇటీవల డైరెక్టర్ రాహుల్ తెలిపారు. "రణబాలి గుండెల్లో ప్రేమగా, ఆత్మలో స్ఫూర్తిగా, వెన్నెముకలో ధైర్యంగా, అతని పిచ్చిలో మాధుర్యంగా జయమ్మ పాత్ర ఉంటుంది" అని అన్నారు. ఈ సినిమాను 19వ శతాబ్దం నేపథ్యంలో 1854, 1878 మధ్య కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు.

హేశ్‌బాబుతో భన్సాలీ సినిమా?



అగ్ర హీరో మహేశ్‌బాబుతో ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ ఓ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారా? అంటే ఔననే అంటున్నాయి బాలీవుడ్ వర్గాలు. సంజయ్‌లీలా భన్సాలీ ఇటీవలే మహేశ్‌బాబుని కలిసి కథ చెప్పారని మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. భన్సాలీ శైలి భారీ సెట్లు, గ్రాండ్ విజువల్స్, బలమైన భావోద్వేగాలతో సాగే పీరియాడిక్ కథ ఇదని ప్రచారం జరుగుతున్నది. గతంలో కూడా అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్‌చరణ్ వంటి అగ్ర హీరోలతో సంజయ్‌లీలా భన్సాలీ సినిమా చేయొచ్చనే వార్తలొచ్చాయి. అయితే ఇవేవీ కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో మహేశ్‌బాబుభన్సాలీ ప్రాజెక్ట్‌పై జరుగుతున్న ప్రచారం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం మహేశ్‌బాబు 'వారణాసి'పైనే తన దృష్టిని కేంద్రీకరించారు. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదలకు సిద్ధమవుతున్నది. ఇక సంజయ్‌లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్' చిత్రం జనవరిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ రెండు చిత్రాలు పూర్తయ్యాకే మహేష్‌బాబు సంజయ్‌లీలా భన్సాలీ సినిమాపై స్పష్టత వస్తుందంటున్నారు.



ఫైర్ నెలకో సినిమా.. సెన్సేషనల్ సక్సెస్..

'పుష్ప' ఫ్రాంచైజీ, యానిమల్, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలతో ఓకే ఏడాది వేలకోట్ల వసూళ్లు రాబట్టి సినీ సామ్రాజ్యానికి క్వీన్‌గా అవతరించింది రష్మిక మందన్న. ఇక ఏ హీరోయిన్‌కైనా ఈ స్థాయి ట్రాక్ రికార్డు కష్టమే అని అంతా అనుకుంటున్న తరుణంలో ఉన్నట్టుండి మలయాళ భామ మమితాబైజు ఊడిపడింది. ఆర్నెల్ల క్రితం ధనుష్‌తో ఆమె నటించిన 'కర' సినిమా పెద్దగా ఆడలేదు. కానీ 50కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇక అక్కడ్నుంచి మొదలైంది మమితాబైజు విజయ విహారం. ప్రదీప్ రంగనాథ్‌తో ఆమె నటించిన 'డ్యూడ్' సినిమా వందకోట్ల వసూళ్లు రాబట్టింది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి నటించిన 'జననాయగన్' 300కోట్లు, రీసెంట్‌గా విడుదలైన మలయాళ చిత్రం 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' చిత్రం 300కోట్లు, సూర్య తాజా బ్లాక్‌బస్టర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో 260కోట్లు.. ఇలా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే తన సినిమాల వసూళ్లతో వెయ్యికోట్ల మార్క్‌ని దాటేసింది మమితా బైజు. ఆమె నటించిన మూడు సినిమాలు వరుసగా 200కోట్ల వసూళ్లు రాబట్టడం విశేషం.



కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్.. తన న్యూ ట్యాలెంట్‌తో.. అదరగొట్టేస్తున్న రేణు!

కెరీర్ ఆరంభంలో తన గ్లామర్, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న రేణు దేశాయ్, స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, సుమారు మూడేళ్ల క్రితం టైగర్ నాగేశ్వరరావు సినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రీఎంట్రీ ఇచ్చారు. ఆ చిత్ర ఫలితంతో సంబంధం లేకుండా, తన నటనతో అందరినీ ప్రభావితం చేశారు. తాజాగా, రేణు దేశాయ్ ఏకంగా కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్ రైటర్‌గా తనలోని కొత్త ప్రతిభను ప్రదర్శించారు. కాశీ మజిలీ అనే షార్ట్ ఫిల్మ్‌తో ఆమె రచయితగా మారారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్‌లో కథాసుధా పేరుతో స్ట్రీమ్ అవుతున్న వీక్లీ అంథాలజీ సిరీస్‌లో భాగంగా కాశీ మజిలీ మినీ మూవీ రిలీజ్ అయింది. యమునా కిషోర్ దర్శకత్వం వహించిన ఈ మినీ మూవీలో రేణు దేశాయ్ లీడ్ రోల్‌లో నటించడమే కాకుండా, కథ, స్క్రీన్ ప్లే, మాటలను కూడా అందించారు. ఈ సరికొత్త టాలెంట్‌తో ఆమె తెలుగు ప్రేక్షకులను మరోసారి ఆకట్టుకున్నారు.

థియేటర్లలో ఉండగానే ఓటీటీలోకి వచ్చేసిన 'ఇరుముడి'



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ డివోషనల్ థ్రిల్లర్ సినిమా సంచలన విజయం సాధించింది. ట్రేడ్ నిపుణులు సైతం ఆశ్చర్యపోయేలా కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధించి బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టింది. ఇప్పటికే ఈ ఇరుముడి సినిమా రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించినట్లు తెలుస్తోంది. కాగా థియేటర్లలో ఈ సినిమా రిలీజై దాదాపు నెల రోజులు కావస్తోంది. అయినా ఇప్పటికీ రవితేజ సినిమాకు హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చోట్ల గుంపులు గుంపులుగా ట్రాక్టర్లలో వెళ్లి మరీ ఈ సినిమాను చూసేస్తున్నారు. అయితే ఇలా థియేటర్లలో ఉండగానే ఇరుముడి సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఇరుముడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ శుక్రవారం (సెప్టెంబర్ 18) అర్ధరాత్రి నుంచే ఇరుముడి సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఇరుముడి సినిమా అందుబాటులోకి వచ్చింది.

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించగా, కూతురిగా బేబీ నక్షత్ర క్యూట్ యాక్టింగ్ తో మెప్పించింది. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందించారు. కాగా ఈ సినిమాలోని పాటలు చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. ముఖ్యంగా మల్లెపూల పల్లకి సాంగ్ థియేటర్లలో వచ్చినప్పుడు ఆడియెన్స్ పూలు చల్లి, హారతులు పట్టారు. ఇక సోషల్ మీడియాలోనూ ఎక్కడ చూసినా ఈ పాటకు సంబంధించిన రీల్స్, ఇన్ స్టా వీడియోలే దర్శనమిస్తున్నాయి. మరి థియేటర్లలో సంచలన విజయం సాధించిన ఇరుముడి ఓటీటీలో ఎలాంటి రికార్డులు బద్దలు కొడుతుందో చూడాలి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.